# శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## పలమనేరు, చిత్తూరు జిల్లా

# భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol.19 Issue. 08 Spl.Edition - August 2022 - ISSN No.2456-4702

ICSSR Sponsored Two Day National Seminar

## "Role and Inspiration of Telugu Poetry and Poets in Attaining Indian Independance"

ఐసియస్‌యస్‌ఆర్ రెండు రోజుల జాతీయ సదస్సు

## "స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం, కవుల పాత్ర"

**18 & 19 ఆగష్టు, 2022**



నిర్వహణ

డా॥ ఇ.వాసు

తెలుగు శాఖ

శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలమనేరు, చిత్తూరు జిల్లా




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao

E-mail : parisodhanatelugu@gmail.com

7989781963, 9490847482.

Rohini Towers, 2/11 Brodipet, GUNTUR-2.

**Vol. 19 Issue 8 Spl (3) - August 2022 - ISSN No.:2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Chief Editor*

**Dr. PITTA SANTHI**

***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu), Ph.D.,***

**C/o. Dr. Busi Venkataswamy**

Holy Homes Apartment, Postal colony ,

4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
Associate Professor, Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., Ph.D.
HOD, Dept. of Telugu,
Hyderabad Central University, Hyderabad, Telangana.

## ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Associate Professor,
Dept. of Telugu & Comparative Litera...
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
HOD, Dept. of Telugu
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Prof. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.; 2456-4702 - RNI No.APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# భారత జాతీయోద్యమం - కవుల కవిత్వం - గేయాలు

షేక్ షానాజ్ బేగం, తెలుగు అధ్యాపకురాలు, టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కలాశాల, కందుకూరు, నెల్లూరు

స్వాతంత్ర్య సముపార్జనకై జరిగిన అనేక ఉద్యమాలనన్నిటినీ కలిపి "భారత స్వాతంత్రోద్యమం లేక జాతీయోద్యమం" అంటారు. భారత దేశం సిరిసంపదలకు, సుగంధద్రవ్యాలకు పుట్టినిల్లు. అటువంటి భారతదేశం యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్న విదేశీయులు అనేకులు వర్తకం నిమిత్తం మనదేశానికి రాకపోకలు మొదలు పెట్టారు. 16వ శతాబ్దం నుండి ఫ్రెంచ్, డచ్, బ్రిటీష్ వారు రావడం జరిగింది. ఇలా వచ్చిన వారిలో భారత రాజకీయాల్లోనికి రావడానికి అందరూ ప్రయత్నించినా అందులో సఫలీకృతులైన వారు మాత్రం ఆంగ్లేయులు.

వ్యాపారం కోసం భారత దేశానికి వచ్చిన ఆంగ్లేయులు, స్థానిక రాజుల అనైక్యతను ఆసరాగా చేసుకొని, రాజకీయాల్లో జోక్యం చేసుకొని, చివరికి యుద్ధాల ద్వారా అధికారం హస్తగతం చేసుకున్నారు. 1857 నాటికి దాదాపు మొత్తం భారతదేశాన్ని ఆంగ్లేయులు ఆక్రమించారు. వివిధ యుద్ధాల ద్వారా మన రాజులను ఓడించి భారతదేశంలో స్థిరమైన సామ్రాజ్యాన్ని ఏర్పరచుకున్నారు.

కారన్‌వాలీస్ శాశ్వత భూమిశిస్తు విధానం (జమీందారి విధానం), లార్డ్ వెల్లస్లీ సైన్యసహకార పద్ధతి, డొల్హౌసి రాజ్య సంక్రమణ విధానం ద్వారా ఒక్కొక్క భూభాగాన్ని ఆక్రమించారు. బ్రిటీష్‌వారి చట్టాలు, సాంఘిక సంస్కరణలు, జాతి వివక్ష కారణంగా అక్కడక్కడా రైతాంగ ఉద్యమాలు, జమీందారి తిరుగుబాట్లు, గిరిజన తిరుగుబాట్లు తలెత్తాయి. రాజ్యాలు కోల్పోయిన జమీందారులు, జాతి వివక్షకు గురైన సిపాయిలు 1857లో 'తిరుగుబాటు' చేశారు. దీనినే సిపాయిల తిరుగుబాటు అంటారు. ఇదే మొదటి 'జాతీయోద్యమం'.

జాతీయత అంటే ఒక జాతి ఆత్మగౌరవానికి ఔన్నత్యానికి సంబంధించిన స్థితి, జాతి సంస్కృతీ సంప్రదాయాలను సహజత్వాన్ని ప్రవహింపజేసేజీవనదే జాతీయత. జననీజన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరియసీ అనే ఆర్యోక్తి రామాయణంలో చెప్పబడింది. అందుకే యావత్ భారతీయులందరూ కలిసికట్టుగా ఆంగ్లేయులను మన దేశం నుండి తరిమికొట్టాలని భావించడమే కాకుండా మేధావులైన కొంతమంది భారతీయులు, మన దేశంలోని ప్రజల అనైక్యతకు కారణం కరుడుకట్టుకు పోయిన మూఢాచారాలని, విద్యలేకపోవడమని గుర్తించి, వాటిని రూపు మాపితేనే ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వస్తుందనే నమ్మకంతో బెంగాల్ లో రాజరామ్మోహనారాయ్ బ్రహ్మసమాజాన్ని ప్రారంభించారు.

భారతీయులలో ఐక్యత పెరుగుతుందని, జాతీయ ఉద్యమాలు అన్నీ బెంగాల్ లోనే మొదలవుతున్నాయని బ్రిటిష్ వారు 1905 లో బెంగాల్ విభజన చేశారు. ఈ విభజన భారతీయులను తీవ్రంగా కలచివేశాయి. బంకించంద్రఛటర్జీ రాసిన వందేమాతరగీతం భారతీయులందరినీ ఉత్తేజపరిచింది. ఆ సమయంలో ఇద్దరు భారతీయులు కలుసుకుంటే వందేమాతరం అని నినాదాలు ఇచ్చారు. ఇలా చేయటం తప్పని బ్రిటిష్ ప్రభుత్వం వందేమాతరం గీతం ఉన్న ఆనందమఠ్ అనే గ్రంథాన్ని నిషేధించింది. అయినా భారతీయులు భయపడకుండా తమ పోరాటస్ఫూర్తిని కొనసాగించారు. ఇలా ఈ ఉద్యమంచేసిన వారిలో కారాగారాలకు పోయిన వారు కొందరు, కర్మాగారాలకు పోయిన వారు కొందరు, తమ రచనల ద్వారా సమాజాన్ని ఉత్తేజం చేసినవారు కొందరు ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా జాతీయోద్యమం మొదలైంది. మొట్ట మొదటగా బిపిన్ చంద్రపాల్ 1907, ఏప్రియల్ 19 నుండి 24 వరకు

ఉపన్యాసాలిస్తుంటే చిలకమర్తి లక్ష్మీ నరసింహారావు గారు అనువాదం చేసేవారు చివరి రోజున చిలకమర్తి

ఉద్రేకపూరితులై ఆశువుగా చెప్పిన

"భరతఖండము చక్కని పాడియావు - హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ,

తెల్లవారను గడుసరి గొల్లవారు - పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'' అనే పద్యం అందరిని ఆలోచింపచేసింది. ఈ పద్య భావాన్ని చూస్తే భారతదేశం అపార ఖనిజాలకు సంపదల నిలయం. అటువంటి భరతమాత ముద్దుబిడ్డలను వాటిని దూరంచేసి లేగ దూడలను చేసి, నోళ్ళ కట్టి పాలను పితికినట్లు, తెల్లవారనే గొల్లవారు మనదేశంలో నివసించే ప్రజల సంపదలు కొట్టి మరీ మనదేశ సంపదను అనుభవిస్తున్నారు, మన దేశ సంపదను తమదేశాలకు ఎగుమతి చేసుకుంటున్నారు. పై పద్యం అన్ని పత్రికలకు ఎక్కింది, హరికథల్లో చేరింది. విదేశీవస్తు బహిష్కరణ, నేత వస్త్రాలను ప్రతి భారతీయుడు స్వీకరించడం జరిగింది. 1905 డిసెంబర్ 15 న కృష్ణా పత్రికలో ది క్రై ఆఫ్ మథర్ ఇండియా అనే గీతం ప్రచురితమైన "హిందువుల్లారా ఎన్నాళ్ళీ గతీ, మంద మతులై మాటికిజెడెదరా, నందనులగు మీరందరు స్రుక్కక, యెందుకు నా బ్రతుకితరుల కోసం" ఈ గేయాన్ని స్వాతంత్ర్య

సమర యోధులు, గాంధేయవాదియిన గురజాడ రాఘవశర్మ రచించినట్లు భావిస్తున్నారు. ఈ ఉద్యమంలో కారాగారాలకు పోయినా తమను లాఠీలతో చితకబాదినా భారతీయులు వెనకంజ వేయరు. దేశం కోసం తాము అనుభవించే శిక్షల్లో ఎంతో ఆనందం ఉందని, దేశభక్తి తమ నరనరాల్లో జీర్ణించుకొని ఉన్నంత కాలం తమకెన్ని శిక్షలు విధించినా కష్టాన్ని కలగజేయవని ఆవేశంతో చిలకమర్తి గారు చెప్పిన ఈ పద్యం ఎంతో హృద్యం.

"చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్, చేదోయి గిలించున
య్యరదండల్ విరిదండలయ్యెడును, హేయంబైన చోడంబలే
పరమాన్నంబగు, మోటుకంబళులు దాల్పన్ పట్టు సెల్లాలగున్,
స్థిరుడై యే నరుడాత్మదేశమును భక్తింగొల్చు నవ్వానికిన్."

జైలును స్వర్గంగా భావించి తమ బాధలను మరిచి పోరాడిన విధం మనకు పై పద్యం ద్వారా స్పష్టంగా అర్థమవుతుంది. 1915 లో గోపాలకృష్ణ గోఖలే మరణ వార్తను వినగానే రాయప్రోలు వారి హృదయ నుండి జాలువారిన జాతీయోద్యమ కవిత్వ భావనలను ఎలా పరవళ్ళు త్రొక్కిందో వివరిస్తుందీ ఈ గేయం.

"దొరలందగించిన బిరుదు మోజునద్రుల్లి నాయక ధర్మంబు బాయలేదు
ప్రభువుల విశ్వాసపదమెక్కి దుర్నీతిc బ్రజలపక్షము భంగపప్పలేదు
స్వార్థ లోభమున కపటనాటక ములాడి తల్లికడుపు చెడదలపలేదు
సమయనీతి త్యజించి సంక్షోభ విడివడ కలహాకవాటముల్ కదపలేదు
నీతి చాతుర్యమును స్తవనీయమయిన - దేశ సేవనదీక్షయు దీర్చినావు
యోగివోలెను ఫలనిస్పృహుండవగుచు - మేలు కీళ్ళు సహించి గోపాలకృష్ణ"

పై పద్యం గోఖలేగారికి దేశం పట్లఉన్న భక్తి అతని వ్యక్తిత్వాన్ని చక్కగా దర్శింపజేశారు రాయప్రోలు సుబ్బారావుగారు

1920 లో జరిగిన జలియన్ వాలాబాగ్ లో జారిన దారుణ మారణకాండకు కారకుడైన డయ్యరు మీద కొండపల్లి జగన్నాధ దాసు రాసిన కవిత భారతీయుల హృదయాలను కదిలించినది.

హిందూమతానురా డయ్యరు, వినర లోక మాతానురా - హీనుడ వినుర దేశమాతానురా
నా డబ్బు తిని నీవు - నా బిడ్డలను అంప చేతులెట్లాడెనురా నీతి లేనివాడా.

అలానే పరదేశీయులా తొలగండి ఈ భారతదేశం మాదేశం అని వానామామలై వరదాచార్యులు, వీరభారత యువకుల్లారా అనే గీతాన్ని సాంబశివరావు బాట్ల మొదలైనవారు బ్రిటిష్ వారి దురాగతాలను తమ తమ కవిత్వం ద్వారా జనులను జాగృతపరిచారు. త్రిపురనేని రామస్వామి చౌదరి "వీరగంధము తెచ్చినారాము వీరుడెవ్వడో తెల్పుటే అనే గేయంలో భారతమాత మాతృస్వరూపాన్ని చక్కగా వర్ణించడం జరిగింది.

తెలుగు జాతీయోద్యమంలోకవిత్వంలో తెలుగుజాతికి గర్వకారణమైన కవి గరిమెళ్ళ సత్యనారాయణ.

ఈ జాతీయోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని నానా బాధలు అనుభవించిన గొప్ప జాతీయవాది గరిమెళ్ళ. 1922 లో ఈయన రాసిన మాకొద్దీ తెల్ల దొరతనం' గేయం భారతజాతి ప్రజలకు తారకమంత్రమై ప్రతిఒక్కరూ పాడుకునేలా చేసింది. ఈ గీతం తెల్లవారి గుండెల్లో గుబులుపుట్టించింది. ఈ గేయం వ్రాసి, చైతన్య పరిచినందుకు బ్రిటీష్ ప్రభుత్వం గరిమెళ్ళ వారిని ఒక సంవత్సరం కారాగార శిక్షను వేశారంటే ఆ గీతం యొక్క గొప్పతనం గురించి తెలుస్తుంది. మాకొద్దీ తెల్లదొర తనము దేవా ! అనే గేయాన్ని స్మరించని వారు ఉండరేమో తన గీతంలో అర్థంకాని పదప్రయోగం ఎక్కడా కనిపించదు. ఈ గేయం బ్రిటీష్ వారి పరిపాలనలోని కౌటిల్యాన్ని స్పష్టపరిచింది. ప్రజల్ని చైతన్యవంతులని చేసి జాతీయోద్యమంలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలనే తపన గరిమెళ్ళది. ప్రసిద్ధ జాతీయ నాయకులు సాధించలేని చైతన్యాన్ని గరిమెళ్ళ తన పాట ద్వారా సాధించారు.

పన్నెండు దేశాలు పండుచున్న కానీ - పట్టెడన్నము లోపమండి
ఉప్పుముట్టుకుంటే దోషమండి - నోటమట్టి కొట్టి పోతాడండీ
నూటనలుబదినాల్గు నోటికి తగిలించి మాటలాడవద్దంటాడు - మమ్ము పాటపాడవద్దంటాడు
తనను దాటి వెల్లవద్దంటాడు - అయ్యో చేటు తెచ్చుకొనమ్మ చెడిపోవమంటాడు

అంటూ బ్రిటీషు వారి ఆగడాలను వివరిస్తాడు. ఇంకా చూడి ఆవుల మంద ఇంటికి నురిగి ... నే ఒక్క

వాక్యంతోనే వారి కుటిలత్వాన్ని వారి సంస్కృతిని కళ్ళకు కట్టినట్లు తెలియజేస్తాడు గరిమెళ్ళ.

భారత జాతీయతను చూపించిన కవులలో గురజాడ అప్పారావు గారు రాసిన "దేశమును ప్రేమించుమన్నా" అనే గేయం అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. సార్వకాలీకమైన ఈ గీతం సర్వజనాదరణను పొందింది. గురజాడ భావనలు ఏకాలానికి అయినా సరిపోయే పదజాలంతో అద్భుతంగా రాశారు. ఇటీవలి కాలంలో మన దేశ ప్రధాని నరేంద్రమోడీ సైతం దేశంలోని ప్రతి ఒక్కరూ జాతీయతను కలిగి ఉండాలని ప్రబోధిస్తూ మన గురజాడ దేశభక్తి గీతాన్ని స్మరిస్తూ

"సొంత లాభము కొంత మానుకు - పొరుగువానికి తోడుపడవోయ్

దేశమంటే మట్టి కాదోయ్ - దేశమంటే మనుషులోయ్" అని గురజాడను గురించి తన ప్రసంగంలో ప్రస్తావించి జనులకు హితవు చెప్పారంటే గురజాడవారి సామాజిక దృష్టి, ముందుచూపు అర్థమవుతుంది. నాటి ప్రజలనుండి నేటి నాయకుల వరకు గురజాడ వారి జాతీయాభిమానం అర్థమవుతుంది. ఆ కాలంలో గురజాడ వారి దేశభక్తి గీతం ప్రజలను ఎంత ప్రభావితం చేసి ఉంటుందో మాటల్లో చెప్పలేము. అలాగే రాయప్రోలు సుబ్బారావు గారు

"ఏ దేశమేగినా ఎందుకాలిడినా - ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన

పొగడరా నీ తల్లి భూమి భారతిని - నిలుపరా నీ జాతి నిండు గౌరవము" అనే గేయంలో భారతీయులు ఎక్కడున్నా జాతి గౌరవాన్ని నిలపాలని ఆకాంక్షించారు.

శ్రీలు పొంగిన జీవగడ్డయి- పాలు పారిన భాగ్యసీమయి- వ్రాలినది ఈ భరతఖండము-భక్తిపాడర తమ్ముడా అని చైతన్యపరుస్తూ గీతాలు రాశారు.

అమరావతీ వట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాడు - సామ్రాజ్య దిగ్జయ స్తంభమెత్తించునాడు. ఆంధ్ర ప్రాంత వైభవాన్ని ఈ గేయంలో ప్రకటించారు. అలాగే దువ్వూరి రామిరెడ్డి గారు మేలుకో "భారత కుమారా మేలుకోరా తరుణ ధీర" అని జాతి నుద్దేశించి గీలాపన చేశారు. 1920 లో చీరాల పేరాల ఉద్యమంలో ప్రసిద్ధులైన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారు "ముప్పై కోట్ల ప్రజల రాంభజన, పంజర బంధమైనారు రాంభజన" అనే గేయం తో ప్రజను జాతీయోద్యమంలో పాల్గొనే విధంగా రచనలు చేయడం జరిగింది. అడవి బాపిరాజు గారు ఈ ఉద్యమస్ఫూర్తిని కలిగించాలనే ధృక్పధం తో హిమాలయోన్నత శృంగం బాపూ నీ హృది ఉమావతి నృత్యరంగం " అని రాసిన కవిత ప్రఖ్యాతమైనది.

మంగిపూడి వెంకటశర్మ గారు భారతమాత అనే శీర్షికతో భారత దేశ ఔన్నత్యాన్నిగురించి గానం చేసిన గీతం 1912 లో ఆంధ్రభారతిలో ప్రచురితమైన ఖండ కావ్యములో ఈ విధంగా తనకు కల అభిమానాన్ని చాటుకున్నారు.

అందరును నీకంటె ముందర - నడుగు వేయుచు మెలగుచుండగ

పంద వలె నీతూ నిద్రపోవగ - పాడియగునయ్యా అంటూ యువతను వెన్నుతట్టిన మంగిపూడి సంప్రదాయ కుటుంబంలో పుట్టినా సనాతనాచారాలకంటే సంఘ సంస్కరణే ముఖ్యమని భావించి "నిరుద్ధ భారతం" అనే రచనలో దళితుల సమస్యలను ప్రస్తావించారు . అందుకు ఆయన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది. సంప్రదాయం కంటే దేశమే గొప్పదని తనదైన మార్గంలో నడిచి ,తనదైన ధృక్పధం తో రచనల చేస్తూ వచ్చారు . వీరి జాతీయతకు నిదర్శనం క్రింది పద్యం.

"నా స్వ కీయంబిది నా జన్మభూమి - ఇడియంచు మనసారా నెన్నడు గాని

యొకసారి తలపోసి యుల్లముప్పొంగ - హర్షింపనట్టి హతాత్ముండు గలడె" ఇంకా వీరు నిరుపమ కళ్యాణ గుణా ..... - కరుణామృత పూరితాత్మ గాంధీ మహాత్మా అంటూ 1924 లో గాంధీ శతకాన్ని రాశారు. గాంధీజీ పై శతకాలు దండకాలు హరికథలు, బుర్రకథలు రాసి ఆనాటి కవులు ప్రజలను దేశభక్తులుగా మార్చారు. అలాగే దామరాజు పుండరీకాక్షుడు "శ్రీ గాంధీ నామం మరువాం మరువాం - సిద్ధము జైలుకు వెరువాం వెరువాం - కూడి భారతమాత గొలుతాం గొలుతాం - నేడే రాజ్యాన్ని తెస్తాం తెస్తాం అంటూ ఉద్యమంలో పాల్గొన్నారు. ఇంకా బసవరాజు అప్పారావు గారు కొల్లాయిగట్టితే నేమి - మా గాంధీ కోమటై పుట్టితేనేమి అని కొండపల్లి జగన్నాథ దాసు "గాంధీ లాలి మోహన గాంధీ లాలి" అనే అనే గేయాన్ని రచించారు. గాంధీ మీదనే కాకుండా మిగిలిన నాయకులపై కూడా నాటి కవులు కవితలు, గేయాలు వ్రాశారు.

పచ్చె బాలెంతరాలు మా భరతమాత - మాతలకు మాత సకల సంపత్సమేతా" అని జాషువా గారు మాతృదేశాన్ని ఆరాధించమని జాతీయ తత్వాన్ని ప్రబోధించాయి. దువ్వూరి రామిరెడ్డి గారు "ఓసి జాతీయత, నీ బలోజ్జ్వలత్వ - మెంత అంటూ 1928 లో ప్రబోధం చేశారు. 1935 లో వేదుల సత్యనారాయణశాస్త్రి గారు కాంక్ష అనే కవితలో

BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.: 2456-4702 - RNI No.APTEL/2003/12253
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

"నీమపు దాస్య వృత్తి మననేరని భారత మాతృదేశ సే
వావరణమ్ముసం దసువులప్పుడు జేసినవారి పార్థివ
శ్రీ వెలువారుచోట దదస్న్రగుమలన్ వికసించి వాసనల్
వీచుచు, రాలిపోవగలెం దదుదాత్త సమాధిమృత్తికన్"

అని దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులపై సమస్త జీవకోటికి గౌరవం ఉంటుందని పువ్వు కాంక్షను కనబరిచినట్లుగా అందరి ఆకాంక్షలను పై పద్యం ద్వారా తెలియజేశారు.

మంగిపూడి పురుషోత్తమ శర్మ గారు రాసిన క్రింది కవితలో కుల మత తారతమ్య బేధాలు లేకుండా అందరూ స్వాతంత్రోద్యమంలో పోరాడటానికి వచ్చామని అందరి ఐక్యతను తెలియజేస్తుంది గేయం.

"హిందూమునల్మానులందఱము వచ్చాము - బౌద్ధసేఖులు ఏక భావులై వచ్చాము
నందు పారసీక్రైస్తవులు పరుగున వచ్చాము - అంత బ్రాహ్మణపంచముల్ బలిసి కలిసొచ్చాము
మా భేదభావములు మంటకలిపేశాము - మమ్ము మన్నింపవమ్మా మాతల్లి
మమ్మాదరింపవమ్మా" అని స్వరాజ్య దేవతను ప్రార్థించినారు. వెంకట పార్వతీశ కవులు "పరమార్థ నిధియైన భారతభూమి, పైసకు కొరగాక పొదగుచుండ, పరధామంబైన భరతభూమి, బానిసత్వంలో బడి కృంగుచుండ" అని ఆర్య సంతతి వారు కనుమూసుకొని కాలంబు గడుపుట తగునే అని హెచ్చరించారు.

**ముగింపు :** సాహిత్యంలో పాటకున్న స్థానం గొప్పది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే బేధ భావం లేకుండా అందరి హృదయాలలోనికి సులభంగా చొచ్చుకొని పోయేది పాట. ఈ విషయాన్ని గుర్తించిన జాతీయోద్యమ కవులు ప్రజలను ప్రేరేపించడానికి, ఉద్యమంలో పాల్గొనేందుకు పాటను, కవిత్వాన్ని ఎంచుకున్నారు. వీటి ద్వారా ప్రజలలో చైతన్యాన్ని, దేశభక్తిని కలిగించారు. చిలకమర్తి వారి "భరత ఖండము చక్కని పాడియావు" అనే గేయంతో ప్రారంభమైన జాతీయోద్యమ కవిత్వం అనేక మందికి ప్రేరణగా నిలిచింది. అందుకే ఎంతోమంది జాతీయోద్యమ కవులు తాము జాతీయోద్యమంలో పాల్గొనడమే కాకుండా తమ తమ పంథాలలో కవిత్వాన్ని, గేయాలను రచించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి మీద కవితలల్లారు, పాటలు పాడారు. ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించారు. జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన గాంధీ మొదలైన వారిమీద గేయాలే కాకుండా హరికథలు, బుర్రకథలు రచించి జనులను జాగృతం చేసి, దేశభక్తులుగా మార్చారు. ఈ వ్యాసంలో పైన ప్రస్తావించిన కవులే కాకుండా చాలా మంది జాతీయోద్యమం, ఆంధ్రభాషాభిమాన గీతాలను రచించి, పాడి జాతీయతను పెంపొందించారు. అయినా సాహిత్యంలో వీరికి ఆశించినంత గుర్తింపు రాలేదనే చెప్పాలి. కొందరి రచనలే వెలుగులోకి వచ్చాయి. వారికి రావలసినంత గుర్తింపు రాకపోయినప్పటికీని దేశంలోని ప్రజలలో పోరాట పటిమను పెంచాలనే నిస్వార్థ జీవులు నాటి కవులు. ఇంకా వెలుగులోనికి రాకుండా అజ్ఞాతంలో ఉండి పేర్లు తెలియకుండా రాసిన వారి గీతాలు కూడా సుప్రసిద్ధమయ్యాయి. ఇటువంటి దేశభక్తిని ప్రబోధించే గేయాలు రాసి, ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన వ్యక్తుల మీద పరిశోధనలు చేసి, వారిని సాహితీ ప్రపంచానికి పరిచయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనప్పటికిని ఈ జాతీయోద్యమంలో జాతీయ గీతాలు, గేయాలు ప్రముఖ పాత్ర వహించి పోరాటంలో పాల్గొనడానికి ఇష్టపడని వారిని సహితం మేల్కొలిపి, ఉద్యమంలోకి దూకే విధంగా యువకులను, సాధారణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన వీరి గీతాలు అజరామరమై చరిత్రలో ఎప్పుడూ నిలిచే ఉంటాయి. నేటి విలువలు అంతరిస్తున్న సమాజంలో దేశభక్తిని కలిగిన వారి శాతం తక్కువ. అటువంటి వారికోసం కొందరు సినీ కవులు ఇప్పటికీ పాత దేశభక్తి గీతాలకు రంగులు దిద్ది, కొత్త రూపును కలిగించి, దేశభక్తి ప్రేరితమైన గీతాలను కొన్ని చిత్రాలలో పెట్టటం కూడా జరుగుతుంది.

స్వాతంత్ర్యం కోసం నాటి ప్రజలలో జాతీయోద్యమ చైతన్యాన్ని తమ గేయాల ద్వారా కలిగించిన ధన్యజీవులైన నాటి

కవుల స్ఫూర్తి, చైతన్యం సాహిత్యంలో చిరకాలం నిలిచే ఉంటుంది.

**ఆధార గ్రంథాలు**

1. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర – శ్రీ యస్.వి. కోటిరెడ్డి
2. ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయాలు – సినారె
3. తెలుగులో కవితోద్యమాలు – వెల్చేరు నారాయణరావు
4. అంతర్జాలం

* * *

ICSSR Sponsored Two Day National Seminar

# Sri Varra Chenna Reddy Govt. Degree College

Palamaner, Chittoor Dist. (A.P.)

## "Role and Inspiration of Telugu Poetry and Poets in Attaining Indian Independance"

Azadi Ka Amrit Mahotsav

"స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం, కవుల పాత్ర"

August 18 & 19, 2022

Indian Council of Social Science Research

# CERTIFICATE

*This is to certify that Prof. / Dr. / Sri/ Smt.* Shaik. Shanaz Begum *has Participated / Presented a Research Paper Entitled* భారత జాతీయోద్యమం - కవుల కవిత్వం - గేయాలు. *as the Chairman of the Session / Speaker / Delegate in the National Seminar on "Role and Inspiration of Telugu Poetry and Poets in Attaining Indian Independance" on 18 & 19, August, 2022.*

**Dr.E.Vasu**
*Seminar Convener*

**Dr.M.Vijayasekaram**
*Principal*